# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 21, నవంబరు, 2014

ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాలు, ఎప్పటికప్పుడు పరిశీలనకు వచ్చే అంశాలపై చర్చించి సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారుల కమిటీని నియమించింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం ఈ ఫైలుపై సంతకం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, సిఎంఓ ముఖ్య కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా ఉండే కమిటీలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ప్రదీప్ చంద్ర, ముఖ్య కార్యదర్శులు వి.నాగిరెడ్డి, రేమాండ్ పీటర్, ఎస్‌కె.జోషి సభ్యులుగా ఉంటారు. ఏ అంశంపై చర్చిస్తారో అప్పుడు ఆ శాఖకు సంబంధించిన కార్యదర్శిని కూడా ప్రత్యేక ఆహ్వానితునిగా పిలుస్తారు.

-----------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం